NEBRASKA
Good Life. Great Mission.

# సపోర్టెడ్ రెసిడెన్షియల్ లివింగ్ మరియు అసిస్టెడ్ లివింగ్

## సర్వీస్ నిర్వచనాలు

**అసిస్టెడ్ లివింగ్** వైకల్యాలు (AD) కలిగిన వృద్ధులు, వయోజనులు మరియు పిల్లల కోసం HCBS మాఫీ పై అందించబడుతుంది మరియు **సపోర్టెడ్ రెసిడెన్షియల్ లివింగ్** ట్రామాటిక్ బ్రెయిన్ ఇంజూరీ (TBI) మాఫీ పై అందించబడుతుంది.

అసిస్టెడ్ లివింగ్ ఫెసిలిటీలో నివసిస్తున్న పాల్గొనేవారి కోసం ఈ సర్వీసులు రెండూ వివిధ రకాల మద్ధతులను అందిస్తాయి.

ఇల్లు వంటి నాన్-ఇన్స్టిట్యూషనల్ నివాస నేపధ్య వాతావరణంలో గౌరవం, స్వతంత్రత, వ్యక్తిత్వం, గోప్యత, మరియు మర్యాదలతో కూడిన నిర్ణయాలలో పాల్గొనేవారి భాగస్వామ్యాన్ని, స్వీయ నిర్దేశాన్ని ప్రోత్సహిస్తుంది. వీటిలో పాల్గొనేవారి షెడ్యూల్ చేసిన లేదా ఊహించని అవసరాలను అందుకునే స్వీయ సంరక్షణ కార్యకలాపాలు, రోజువారీ జీవన కార్యకలాపాలు (ADLలు), రోజివారీ జీవన కార్యకలాపాల కోసం నైపుణ్యాలు (IADLలు), ఆరోగ్య నిర్వహణ, మరియు 24-గంటల రెస్పాన్స్ సామర్థ్యాలను అందించడం మరియు వీటికి మద్ధతు ఇవ్వడం ఉంటాయి. సర్వీసులు పర్యవేక్షణ, సంరక్షణ, మరియు భద్రతలను అందిస్తాయి.

## ప్రధాన నియమాలు

A. ఈ సర్వీసుల అవసరాన్ని పాల్గొనేవారి మూల్యాంకన సమయంలో గుర్తించాలి మరియు వ్యక్తి-కేంద్రీకృత ప్రణాళిక (PCP)లో చేర్చాలి.

B. ప్రతి పాల్గొనేవారి కోసం రెసిడెన్షియల్ సర్వీస్ అగ్రిమెంట్ (RSA) ఫైల్ తప్పక ఉండాలి.

   1. దీనిని పాల్గొనే వారు, సర్వీస్ కోఆర్డినేటర్, మరియు అవసరం అయినప్పుడు ప్రొవైడర్, కనీసం వార్షికంగా సమీక్షించాలి మరియు సవరించాలి.
   2. అసలైనవి మరియు సవరణలను సర్వీస్ కోఆర్డినేటర్ యాక్సెస్ చేయగలిగి ఉండాలి.
   3. RSAలో కనీసం ఇవి ఉండాలి:

      a. పాల్గొనేవారి ప్రస్తుత ఔషధాలు మరియు చికిత్సలు.
      b. ఏదైనా ప్రత్యేక ఆహార ఆవశ్యకతలు.
      c. కార్యకలాపాలలో పాల్గొనడంలో ఏవైనా పరిమితులు ఉంటే వాటి వివరణ.
      d. కనీసం, ఈ క్రింది ఆవశ్యకతలను చేర్చిన లీజ్ అగ్రిమెంట్:

         i. స్వతంత్ర వ్యక్తి మరియు అసిస్టెడ్ లివింగ్ ప్రొవైడర్ సమ్మతి.
         ii. ఇంటి నుండి ఖాళీ చేయించడం నుండి భద్రతతో సహా 175 NAC 4లోని అసిస్టెడ్ లివింగ్ ఫెసిలిటీ లైసెన్సు అవసరాలను అనుసరించాలి.
         iii. వ్యక్తికి ఈ క్రింది హక్కులు ఉంటాయి అని తెలియచేసే ప్రకటన:

            (1) రూమ్‌మేట్ అవసరం అయితే, రూమ్‌మేట్‌ను ఎంచుకునే హక్కు;
            (2) తాము నివసించే యూనిట్‌లోకి ప్రవేశించేందుకు ఒక మార్గంతో సహా గోప్యత మరియు భద్రత;
            (3) తాము నివసించే యూనిట్‌ను అలంకరించడం;
            (4) ఏ సమయంలో అయినా తాము ఎంచుకున్న సందర్శకులను అనుమతించే హక్కు;
            (5) తమ సొంత షెడ్యూల్ మరియు కార్యకలాపాలను నియంత్రించడానికి స్వేచ్ఛ మరియు మద్ధతు; మరియు
            (6) ఏదైనా సమయంలో ఆహారానికి పొందగల హక్కు.

         iv. ప్రొవైడర్-సొంతమైన మరియు వారు నడుపుతున్న ప్రతి సెట్టింగ్ పాల్గొనేవారు శారీరకంగా యాక్సెస్ చేయగలిగేలా ఉండాలి.

v. పాల్గొనేవారి హక్కులు లేదా లీజ్ ఒప్పంద నిబంధనలలో ఏవైనా సవరణలు నిర్దిష్టంగా మూల్యాంకనం చేసిన అవసరాల ద్వారా నిర్ధారించబడి, వారి PCPలో డాక్యుమెంట్ చేయబడాలి, దానిలో ఇవి ఉండాలి:

(1) వ్యక్తికి అవసరమైన నిర్దిష్టంగా మూల్యాంకనం చేసిన గుర్తింపు;
(2) ఏవైనా సవరణలకు ముందు ఉపయోగించిన సానుకూల జోక్యాలు మరియు మద్ధతుల డాక్యుమెంటేషన్;
(3) అవసరాన్ని అందుకోవడానికి ఇప్పటికే ప్రయత్నించిన అయితే విజయవంతం కాని, తక్కువ జోక్యం ఉండే పద్ధతుల డాక్యుమెంటేషన్;
(4) అవసరమైన హక్కులు లేదా లీజ్ ఒప్పంద సవరణ మరియు దాని మూల్యాంకనం ప్రత్యేక అవసరాన్ని ఎలా తీరుస్తుంది అనేదాని గురించి స్పష్టమైన వివరణ;
(5) సవరణ ప్రభావాన్ని నిరంతరంగా పర్యవేక్షించడానికి డేటాను క్రమం తప్పకుండా సేకరించడం మరియు సమీక్షించడం;
(6) సవరణ ఇప్పటికీ అవసరమా లేదా దాన్ని ముగించవచ్చా అనే విషయాన్ని నిర్ధారించడానికి క్రమం తప్పని సమీక్షల కోసం నిర్దిష్ట సమయ పరిమితులు; మరియు
(7) వ్యక్తి యొక్క అవగాహనాపూర్వక సమ్మతి.

C. పాల్గొనే వ్యక్తి అవసరాలు ప్రొవైడర్ సామర్థ్యం లేదా శక్తికి మించినవి అని ప్రొవైడర్ లేదా సర్వీస్ కోఆర్డినేటర్ కనుగొంటే, ప్రొవైడర్, సర్వీస్ కోఆర్డినేటర్, మరియు పాల్గొనే వ్యక్తి ప్రత్యామ్నాయ ఏర్పాట్లను ప్రారంభిస్తారు.

D. సపోర్టెడ్ రెసిడెన్షియల్ లివింగ్ మరియు అసిస్టెడ్ లివింగ్‌లలో ఈ క్రింది ఆవశ్యక సర్వీస్ భాగాలు ఉంటాయి, PCPలో చేర్చబడ్డాయా, లేదా అనే వాటితో సంబంధం లేకుండా ప్రొవైడర్ వీటిని ప్రతి పాల్గొనే వ్యక్తికి అందించాలి:

1. సామాజిక సంబంధాలు: పాల్గొనేవారి అవసరాలకు అనుగుణంగా రూపొందించిన నిర్మాణాత్మక సామాజిక, రిక్రియేషనల్, మరియు ఆరోగ్య కార్యకలాపాలు. రెసిడెన్షియల్ లివింగ్ ప్రొవైడర్, నివాసం ఉంటున్న చోట సామాజిక సంబంధాల కార్యకలాపాలను తప్పక నిర్వహించాలి మరియు కమ్యూనిటీలో లభిస్తున్న కార్యకలాపాల సమాచారాన్ని అందించాలి.
2. గృహ నిర్వహణ: బహిరంగ ప్రదేశాలు మరియు పాల్గొనేవారి ప్రైవేట్ నివాసం శుభ్రం చేయడం, ఇందులో దుమ్ము దులపడం, వాక్యూమింగ్, నేలను, మూత్ర శాలను శుభ్రం చేయడం మరియు దుప్పట్లను వేయడం మరియు మార్చడం ఉంటాయి.

   a. మరకలు పడినప్పుడు, లేదా కనీసం వారానికి ఒకసారి దుప్పట్లను మార్చాలి.
   b. ప్రతిరోజు శుభ్రమైన తువ్వాళ్లను అందించాలి.
   c. పాల్గొనేవారు కోరినప్పుడు వారి మానసిక లేదా శారీరక సామర్థ్యం అనుమతించిన మేరకు గృహ నిర్వహణ కార్యకలాపాలలో పాల్గొనడానికి లేదా చేయడానికి వారికి అవకాశాన్ని ఇవ్వాలి.

3. లాండ్రీ: ఉతకడం, ఆరవేయడం, మడతపెట్టడం, మరియు పాల్గొనేవారి దుస్తులను వారి గదికి తిరిగి చేర్చడం.

   a. డ్రై క్లీనింగ్ పాల్గొనవారి బాధ్యత, అయితే అవసరమైనప్పుడు ఈ సర్వీసును ఏర్పాటు చేయడానికి ఫెసిలిటీ వారికి మద్ధతును ఇస్తుంది.
   b. పాల్గొనేవారు కోరినప్పుడు వారి మానసిక లేదా శారీరక సామర్థ్యం అనుమతించిన మేరకు లాండ్రీ సర్వీసులలో పాల్గొనడానికి లేదా చేయడానికి వారికి అవకాశాన్ని ఇవ్వాలి.

4. భోజనాలు: వారంలో ఏడు రోజులు, రోజుకు మూడు భోజనాలు.

   a. భోజనాలు తప్పకుండా:

      i. వయోజనుల కోసం కనీస రోజువారీ పోషకాహారంలో మూడవ వంతును కలిగి ఉండే, సక్రమంగా తయారు చేసిన వివిధ రకాల ఆహార పదార్థాలను కలిగి ఉండాలి; మరియు
      ii. రోజులో నిర్దిష్ట సమయాలలో అందించే ఆహారాల కోసం వ్యక్తిగత మరియు సాంస్కృతిక ప్రాధాన్యతలను పరిగణించాలి.

   b. కేవలం ఒక భోజనానికి మాత్రమే మెనూను అందిస్తున్నపుడు, వ్యక్తులకు అదనపు ఎంపికలు ఉండాలి.
   c. మెనూలు తప్పకుండా:

i. నివాసం ఉంటున్న వారి ఆహార ప్రాధాన్యతలను సాధ్యమైనంత మేరకు ప్రతిబింబించాలి.

ii. పాల్గొనేవారికి తగిన సమయంలో యాక్సెస్ చేయగలిగేలా ఉండాలి.

d. భోజనాల మధ్యలో అభ్యర్థన మేరకు అల్పాహారం అందుబాటులో ఉండాలి.

5. మెడికేషన్ సహాయం: పాల్గొనేవారు అభ్యర్థించిన లొకేషన్ వద్దకు ప్రిస్క్రైబ్ చేసిన, చేయని ఔషధాలను అందించడంలో సహాయం చేయడం.

a. తగిన మెడికేషన్ సహాయ స్థాయిని 175 NAC 4లో వివరించినట్లుగా వ్యక్తిగత ప్రాతిపదికన నిర్ధారిస్తారు.

b. పాల్గొనేవారి మెడికేషన్‌లో ప్రొవైడర్ జోక్యం స్థాయి PCPలో గుర్తించిన వస్తువులు మరియు సర్వీసులకు ఖచ్చితంగా పరిమితం అవ్వాలి.

c. పాల్గొనేవారు సొంతంగా ఔషధాలను తీసుకోగలిగినప్పుడు, పాల్గొనేవారు వారి ఫార్మసీ ప్రొవైడర్‌ను ఎంచుకోవచ్చు.

i. పాల్గొనేవారు సొంతంగా ఔషధాలను తీసుకోలేనప్పుడు, రెసిడెన్షియల్ లివింగ్ ప్రొవైడర్ పాల్గొనేవారికి వ్రాతపూర్వక నోటీసును ఇవ్వాలి, ఇందులో ప్రొవైడర్ ఉపయోగించే సిఫార్సు చేసిన ఫార్మసీని గుర్తించాలి.

ii. స్టేట్ లైసెన్స్ ఆవశ్యకతలకు అనుగుణంగా, ఫెసిలిటీ ఒక ఫార్మసీ ప్రొవైడర్‌తో ఒప్పందం చేసుకుంటే మరియు పాల్గొనేవారికి ప్రవేశానికి ముందు లేదా మార్పు జరగడానికి 30 రోజుల ముందుగా ప్రొవైడర్ ఈ సమాచారాన్ని అందిస్తే, పాల్గొనేవారి ఫార్మసీ ఎంపిక అవసరం అందుకోబడినట్లుగా పరిగణించబడుతుంది.

d. అసిస్టెడ్ లివింగ్ ఫెసిలిటీలో ఔషధాలను అందించే వ్యక్తుల ప్రొవైడర్ అర్హతలు, అసిస్టెడ్ లివింగ్ ఫెసిలిటీ లైసెన్సింగ్ నిబంధనలలో సూచించబడాయి.

6. రవాణా సర్వీసులు: రెసిడెన్షియల్ లివింగ్ ప్రొవైడర్ ప్రతి పాల్గొనేవారి అవసరాల ఆధారంగా రవాణా సర్వీసులను అందించాలి.

a. ప్రతి నెల ప్రొవైడర్, అవసరం అయినప్పుడు వైద్య అపాయింట్మెంట్‌లకు కనీసం ఐదు రౌండ్ ట్రిప్‌లను నేరుగా అందించాలి.

i. రౌండ్ ట్రిప్‌లు 50 మైళ్ళ కంటే ఎక్కువగా ఉన్నప్పుడు లేదా నెలకు ఐదు కంటే ఎక్కువ ఉన్నప్పుడు వైద్యపరమైన రవాణా కోసం అదనపు రీయింబర్స్మెంట్ ఆమోదించబడుతుంది.

b. ప్రొవైడర్, పాల్గొనేవారి PCPలో గుర్తించిన కార్యకలాపాలు మరియు వనరుల కోసం రౌండ్-ట్రిప్ రవాణాకు సహేతుక ఏర్పాట్లను చేయాలి.

c. కనీస ఆవశ్యకతలకు మించి ఏదైనా రవాణా అవసరం అయితే, ఏర్పాట్లలో సహాయం చేయడానికి ప్రొవైడర్ వాస్తవిక ప్రయత్నాన్ని చేయాలి.

E. సపోర్టెడ్ రెసిడెన్షియల్ లివింగ్ మరియు అసిస్టెడ్ లివింగ్‌లలో ఈ క్రింది సర్వీస్ అంశాలు ఉంటాయి, వీటిని ప్రొవైడర్, పాల్గొనేవారి PCPలో అంచనా వేసిన అవసరంగా గుర్తించినప్పుడు ప్రతి పాల్గొనేవారికి అందించాలి:

1. ఎస్కార్ట్ సర్వీసులు: పాల్గొనేవారు తమ సొంత ఏర్పాట్లు చేసుకుంటే తప్ప, పాల్గొనేవారు ఒంటరిగా ప్రయాణం చేయడం లేదా వేచి ఉండటం చేయలేనప్పుడు వారికి తోడు ఉండటం, వ్యక్తిగతంగా సహాయం చేయడం వంటివి ఉంటాయి. ఇవి ఉండవచ్చు:

a. వాహనం వద్దకు వెళ్ళడానికి మరియు తిరిగి రావడానికి మరియు స్థానిక గమ్యస్థానానికి వెళ్ళడానికి సహాయం.

b. లివింగ్ సెట్టింగ్‌కు దూరంగా ఉన్నప్పుడు పాల్గొనేవారి కోసం పర్యవేక్షణను లేదా మద్దతును అందించడం.

i. పర్యవేక్షణ మరియు మద్దతును అందించే ప్రొవైడర్, పాల్గొనేవారు తమ లివింగ్ సెట్టింగ్‌కు తిరిగి వచ్చే అంత వరకు పాల్గొనేవారితో ఉంటారు.

2. ఆవశ్యక షాపింగ్: పాల్గొనేవారి కోసం దుస్తులు మరియు వ్యకిగత సంరక్షణ వస్తువులను తీసుకురావడం, ఒకవేళ వారు ఈ పనిని చేయలేకపోతే. ఇందులో పాల్గొనేవారి కొనుగోళ్లకు నిధులను అందించడం ఉండదు.

3. ఆరోగ్య నిర్వహణ కార్యకలాపాలు: ప్రొవైడర్ నాన్-కాంప్లెక్స్ జోక్యాలను చేరుస్తారు, ఇవి:

a. అందించిన సూచనలకు అనుగుణంగా సురక్షితంగా నిర్వహించడం.
b. ప్రామాణిక ప్రక్రియకు ప్రత్యామ్నాయాలు అవసరం లేకపోవడం.
c. అంచనా వేయగల ఫలితాలు మరియు పాల్గొనేవారి స్పందనలను కలిగి ఉండటం, ఈ క్రింది వాటితో సహా మరియు వీటికే పరిమితం కాకుండా:

i. ఎత్తు మరియు బరువును రికార్డ్ చేయడం;
ii. రక్తపోటును పర్యవేక్షించడం;
iii. రక్తపోటును పర్యవేక్షించడం మరియు పాల్గొనేవారు స్థిరంగా మరియు అంచనా వేయగలిగినట్లు ఉన్నప్పుడు ఇన్సులిన్ ఇంజెక్షన్లను అందించడం; మరియు
iv. నర్సింగ్ మరియు నైపుణ్య థెరపీ సర్వీసులు, ఇవి సాధారణ సర్వీసులలో భాగంగా కాకుండా, సహాయక సర్వీసులుగా ఉంటాయి.

(1) 24-గంటల నైపుణ్య సంరక్షణ కోసం చెల్లింపు చేయబడదు.
(2) సర్వీసులో ఎటువంటి నైపుణ్య థెరపీలు చేర్చబడవు.

4. వ్యక్తిగత సంరక్షణ సర్వీసులు: వ్యక్తిగత సంరక్షణ పాల్గొనేవారి స్వతంత్రత మరియు గోప్యతను సాధ్యమైనంతగా నిర్వహించగలిగే మార్గంలో అందించబడుతుంది.

a. ప్రొవైడర్, ఈ క్రింది రోజువారీ జీవన కార్యకలాపాలలో (ADLలు) ఏదైనా అవసరమైన సహాయాన్ని అందించాలి:

i. తినడం: తినడానికి సహాయం చేయడంలో ప్యాకేజీలను తెరవడం, ఆహారాన్ని కట్ చేయడం, పదార్థాలను జోడించడం, మరియు తినడం కోసం ఆహారాన్ని తయారు చేయడానికి వారు సొంతంగా చేయలేని ఇతర కార్యకలాపాలు ఉంటాయి.

(1) పాల్గొనేవారు సహాయం లేకుండా తినలేనప్పుడు, ప్రొవైడర్ పాల్గొనేవారికి తినిపించాలి లేదా ఈ సంరక్షణ కోసం ఇతర ఏర్పాట్లు చేయాలి.

ii. స్నానం: ప్రొవైడర్, పాల్గొనేవారు స్నానం చేసే షెడ్యూలుకు సంబంధించి వారి ప్రాధాన్యతను పరిగణలోకి తీసుకోవాలి. అదనపు స్నానాల కోసం RSAలో పేర్కొన్న సంఖ్యను మించినప్పుడు, ప్రొవైడర్ రుసుమును వసూలు చేయలేడు.
iii. మొబిలిటీ: ఇంట్లో లేదా బయట ఒక చోట నుండి మరొక చోటకు వెళ్లడంలో సహాయపడటం.
iv. డ్రెస్సింగ్/గ్రూమింగ్: ఎగువ మరియు దిగువ శరీరం భాగాల నుండి అవసరమైన విధంగా దుస్తులను వేయడం మరియు తొలగించడం. సాధారణ రోజువారీ వ్యక్తిగత పరిశుభ్రతలో సహాయపడటం.
v. టాయిలెటింగ్: టాయిలెట్‌కు తీసుకువెళ్ళడం, తీసుకురావడంతో సహా, టాయిలెట్ పై కూర్చోపెట్టడం మరియు లేపడం, దుస్తుల నిర్వహణ, మరియు శుభ్రపరచడం.
vi. బదిలీ చేయడం: మంచంపై నుండి కుర్చీకి మరియు తిరిగి మంచం పైకి, వాహనంలోకి మరియు బయటకు రావడంలో, ఒక ప్రదేశం నుండి మరొక ప్రదేశానికి మారడం.
vii. విసర్జన నిర్వహణ: లోదుస్తులు లేదా ప్యాడ్‌లను మార్చడం, శుభ్రం చేయడం, మరియు పాడైన వాటిని పారవేయడం.

b. ఈ సర్వీసులలో వ్యక్తిగత సంరక్షణ సర్వీసులను అందించడం ఉంటుంది మరియు వ్యక్తిగత సంరక్షణ సర్వీసుల కోసం అదనపు బిల్లింగ్ అనుమతించబడదు.

## ప్రొవైడర్ ఆవశ్యకతలు

A. మాఫీ సర్వీసుల ప్రొవైడర్లు అందరూ:

1. మెడిక్‌ఎయిడ్ ప్రొవైడర్ అయ్యి ఉండాలి;
2. నెబ్రాస్కా అడ్మినిస్ట్రేటివ్ కోడ్ మరియు నెబ్రాస్కా స్టేట్ చట్టాలకు వర్తించే అన్నీ శీర్షికలకు అనుగుణంగా ఉండాలి;
3. మెడిక్‌ఎయిడ్ డివిజన్ మరియు దీర్ఘ-కాల సంరక్షణ సర్వీస్ ప్రొవైడర్ ఒప్పందంలో వివరించిన ప్రమాణాలకు కట్టుబడి ఉండాలి;
4. అభ్యర్థించినప్పుడు DHHS శిక్షణలను పూర్తి చేయాలి; మరియు
5. యూనివర్సల్ జాగ్రత్తలను తీసుకోవాలి.

B. TBI మాఫీ ప్రొవైడర్‌లు సపోర్టెడ్ రెసిడెన్షియల్ లివింగ్ సర్వీసులను అందించే ముందు DHHS-ఆమోదిత TBI శిక్షణను పూర్తి చేయాలి.

C. అసిస్టెడ్ లివింగ్ మరియు సపోర్టెడ్ రెసిడెన్షియల్ లివింగ్‌ను అసిస్టెడ్ లివింగ్ ప్రొవైడర్‌గా లైసెన్స్ పొందిన ఏజెన్సీ మాత్రమే అందించగలదు.

D. ప్రాథమికంగా DHHS అసిస్టెడ్ లివింగ్ ప్రొవైడర్‌లను నమోదు చేసుకుంటుంది మరియు, వర్తించే అన్నీ ఫెడరల్, స్టేట్, మరియు స్థానిక చట్టాలు మరియు నిబంధనలు అందుకునేలా నిర్ధారించడానికి వార్షిక వ్యక్తిగత సైట్ సందర్శనను నిర్వహిస్తుంది.

E. ప్రతి అసిస్టెడ్ లివింగ్ ప్రొవైడర్, DHHS లైసెన్స్ యూనిట్‌కు అవసరమైన ప్రమాణాలకు అదనంగా క్రింది ప్రమాణాలను తప్పకుండా అందుకోవాలి:

1. HCBS మాఫీ సర్వీసుల అసిస్టెడ్ లివింగ్ (AL) ప్రొవైడర్‌గా లైసెన్స్ మరియు సర్టిఫికేషన్ కలిగి ఉండాలి.
2. మాఫీలో పాల్గొనే ప్రతి ఒక్కప్రొవైడర్ కోసం టాయిలెట్ మరియు సింక్ కలిగిన బాత్రూమ్‌తో ఉన్న ప్రైవేట్ రూమ్‌ను అందించాలి.

   a. పాల్గొనేవారి పై ఆధారపడి సెమీ-ప్రైవేట్ గదులను అందించడాన్ని కూడా పరిగణించాలి మరియు దిని కోసం DHHS ముందస్తు ఆమోదం అవసరం అవుతుంది.

3. పరస్పర యాజమాన్య హక్కు కలిగిన నర్సింగ్ ఫెసిలిటీకి సమీపంలో ఉన్నప్పుడు ప్రత్యేకంగా లైసెన్స్ పొందిన మరియు 175 NAC 4లో ఉన్న అవసరాలకు అనుగుణంగా ఉన్నది.
4. అసిస్టెడ్ లివింగ్ ఫెసిలిటీలో నివాసం ఉంటున్న వ్యక్తుల కోసం ప్రత్యేకంగా విధానాలు, ప్రక్రియలు, కార్యకలాపాలు, డైనింగ్, మరియు ఉమ్మడి ప్రాంతాలు ఉండాలి.
5. ప్రత్యక్ష సంరక్షణ సిబ్బందిలో పరిపాలక, లాండ్రీ, హౌస్ కీపింగ్, డైటరీ, లేదా నిర్వహణ సిబ్బంది లేకుండా చూడాలి.
6. పాల్గొనేవారి వద్ద మంచం, డ్రెస్సర్, నైట్ స్టాండ్ లేదా టేబుల్, మరియు కుర్చీ వంటి కనీస ఆవశ్యక ఫర్నిచర్ వంటి వస్తువులు లేకపోతే అందించాలి.
7. సోప్, షాంపూ, టాయిలెట్ పేపర్, ఫేషియల్ టిష్యూ, లాండ్రీ సోప్, మరియు దంత శుభ్రత ఉత్పత్తులతో సహా కనీస సాధారణ, రోజువారి వ్యక్తిగత శుభ్రత వస్తువులను అందించాలి. ఇతర వ్యక్తిగత ఉత్పత్తులు లేదా బ్రాండ్ ఎంపికలు పాల్గొనేవారి బాధ్యత.
8. తాళం వేయగల డోర్‌లతో సహా యూనిట్‌లో గోప్యత ఉండేలా చూడాలి మరియు ఫెసిలిటీకి మరియు వ్యక్తిగత అపార్ట్‌మెంట్‌కు పాల్గొనేవారికి యాక్సెస్‌ను అందించాలి.
9. పాల్గొనేవారి వ్యక్తిగత అభ్యర్థనల తిరస్కరణ సమీక్ష కోసం ఫిర్యాదుల ప్రక్రియను అందించాలి. పాల్గొనేవారి వ్యక్తిగత అభ్యర్థనల తిరస్కరణలను, ఏవైనా ఫిర్యాదుల ఫలితాలతో సహా PCPలో డాక్యుమెంట్ చేయాలి.

F. ఈ సర్వీసులను అందించడానికి బంధువులు లేదా సంరక్షకులు లైసెన్స్ కలిగిన అసిస్టెడ్ లివింగ్ ఫెసిలిటీ ఉద్యోగులు లేదా యజమానులు అయ్యి ఉండాలి.

G. ప్రతి ప్రొవైడర్ తప్పకుండా:

1. అర్హతలు, అనుభవం మరియు ప్రదర్శించిన సామర్థ్యాల ఆధారంగా సిబ్బందిని నియమించాలి;
2. అవసరమైన సంరక్షణ స్థాయిని అందించడానికి సిబ్బందికి అర్హత ఉండేలా శిక్షణను అందించడాన్ని నిర్ధారించాలి;
3. DHHSకు అందుబాటులో ఉండేలా శిక్షణ ప్రణాళికలను తయారు చేయడానికి అంగీకరించాలి; మరియు
4. సర్వీసుల తగినంత లభ్యత మరియు నాణ్యతను నిర్ధారించాలి.

H. ప్రతి ఫెసిలిటీ, చట్టం లేదా నిబంధనలలో పేర్కొన్న వర్తించే అన్నీ ఫెడరల్, స్టేట్, మరియు స్థానిక అగ్నిమాపక, ఆరోగ్య, మరియు ఇతర ప్రమాణాలను అందుకోవాలి. ప్రొవైడర్-సొంతమైన మరియు నడిపించే కేంద్రాల కోసం ఫైనల్ సెటింగ్స్ రూల్ ద్వారా ఏర్పరచిన ప్రమాణాలను సంరక్షణ ప్రదేశాలు అన్నీ అందుకోవాలి మరియు వాటిని కనీసం వార్షికంగా డాక్యుమెంట్ చేయాలి.

## రేట్లు

A. నివాస సర్వీస్ ఖర్చులు అన్నిటి మొత్తాన్ని కవర్ చెయడానికి చెల్లింపు లెక్కించబడుతుంది.

B. చెల్లింపు హౌసింగ్, ఆహారం, సౌకర్యం లేదా అనుకూలత వస్తువులు, లేదా ఫెసిలిటీ నిర్వహణ, సంరక్షణ మరియు మెరుగుదల ఖర్చులను కవర్ చేయదు. ఇవి పాల్గొనేవారిచే లేదా వారి తరపున ఫెసిలిటీకి చెల్లించే రూమ్ మరియు బోర్డ్ ఫీజులో కవర్ చేయబడతాయి.

C. రేట్లను DHHS నిర్ణయిస్తుంది మరియు ఇవి వార్షికంగా లేదా స్టేట్ లెజిస్లేచర్ నిర్దేశించిన విధంగా మారవచ్చు.

D. రేటులో మార్పుల గురించి నెబ్రాస్కా మెడిక్ఎయిడ్ మరియు దీర్ఘ-కాల సంరక్షణ (MLTC) ప్రొవైడర్ బుల్లెటిన్‌ల ద్వారా ప్రొవైడర్‌కు తెలియజేయబడతాయి. ఫీజు షెడ్యూల్ పేజీ నెబ్రాస్కా DHHS వెబ్‌సైట్‌లోని ప్రొవైడర్ బులెటిన్‌లో మరియు "MLTC ప్రొవైడర్ బులెటిన్‌లు" పేజీకి సభ్యత్వం పొందడం ద్వారా సూచించబడుతుంది.